# గనకానంద సూర్య సిద్ధాంత పంచాంగ ఆవిష్కరణ



2 లో

సూర్య దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 22 | మార్చి | 2025 | పేజీలు : 17

## ప్రశాంతంగా పదవ తరగతి

# పరీక్షలు













**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్లు**

**ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నగరంలోని జూబ్లీ పాఠశాల, గీసుకొండ జెడ్పిహెచ్ఎస్, ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐనవోలు మండలం పున్నేలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనికీ చేశారు. జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ మిగతా 2లో..

## మైనర్ బాలికకు

# అబార్షన్ ?

కాసుల కోసం కకృతి

ఇష్టారాజ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల తీరు

విచారణ పేరుతో

తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు

చోద్యం చూస్తున్న జిల్లా వైద్యాధికారులు

జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు

చేపట్టాలంటున్న ప్రజలు



2 లో





# 'ఫేక్' డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు?

**భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అక్రమ రిజిస్ట్రేషన్లు..!**

**ప్రాపర్టీ ఒకటైతే మరోటి చూపి రిజిస్ట్రేషన్లు**

భీమదేవరపల్లి, మార్చి 21(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డు అదుపు లేకుండా మిగతా 2లో..

**నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న తంతు**

**ఆఫీసులో ఓ హోటల్ వ్యక్తి హల్ చల్**

**ఎవరి రిజిస్ట్రేషన్లకైనా అతనే 'సాక్షి'**

## ముత్యం దార జలపాతం సమీపంలో పేలిన మందుపాతర

2 లో



# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

మొదటి పేజీ తరువాయి..

లింగాల ఘన్ పూర్ లోని మాడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయా జిల్లా కలెక్టర్లు పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టిసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. సిట్టిం గ్స్క్వాడ్ , ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తరువాతనే అనుమతించాల న్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కర్ట్ తో చేయాలని తెలిపారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్లు అధికారులకు సూచించారు.

# గనకానంద సూర్య సిద్ధాంత పంచాంగ ఆవిష్కరణ

వరంగల్ లీగల్: మార్చి 21 :మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ భద్రకాళి దేవస్థానంలో పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతిస్వామివారి ఆశీస్సులతో, పరమ గురువులు జనగామ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ త్రిపురారి రామకృష్ణ శర్మ సిద్ధాంతి, అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి ఆశీస్సులతో వారి పుత్రులు శిష్యులు అయినవోలు రాధాకృష్ణశర్మ సిద్ధాంతి, అయినవోలు సాయికృష్ణశర్మ సిద్ధాంతి లచే గుణించబడిన గణకానంద సూర్య సిద్ధాంత శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని శ్రీ భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు శుక్రవారం ఆవిష్కరించారు.అనంతరం పట్టణ పురోహితులకు ఆలయాల అర్చకులకు, భద్రకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతికి, వాగ్దేవి కళాశాలల యాజమాన్యానికి నూతన సంవత్సర పంచాంగాన్ని సిద్ధాంతిలు అందజేశారు.పంచాంగ ప్రతులు శ్వేతార్కగణపతి ఆలయంలో, భద్రకాళి దేవస్థానంలో లభ్యమవుతాయని సిద్ధాంతిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్వేతార్క గణపతి ఆలయపూజారులు ,సిబ్బంది లక్క రవి,సుధీర్ కుమార్,మౌనిక, మనిదీప్,వరికొల్ సాయి, పాక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యం దార జలపాతం సమీపంలో పేలిన మందుపాతర

వెంకటాపురం నూగూరు మార్చి 21 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోవీరభద్రవరం గ్రామ సమీపంలోని ముత్యం ధార జలపాతం సమీపంలో శుక్రవారం మందు పాతర పేలింది. ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణ మూర్తి అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెదురు బొంగుల కోసం అడవికి వెళ్ళిన నలుగురు గ్రామస్తులు వెళ్ళి తిరిగి వస్తుండగా ఘటన చోటుచేసుకుంది.



# 'ఫేక్' డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు..?

మొదటి పేజీ తరువాయి..

పోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్లాట్లు, స్థిర ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలకు తిలోదకాలిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఆస్తుల రేట్ల ఆధారంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి మాయమై తప్పుడు రిజిస్ట్రేషన్ లతో అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉందని స్థానికులు అంటున్నారు. డబ్బులు ఇస్తే చాలు ప్రాపర్టీ డాక్యుమెంట్లు ప్రాపర్ గా లేకున్నా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. కాసులకు కక్కుర్తిపడి యథేచ్ఛగా తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేస్తూ అడ్డగోలుగా డబ్బులను దండుకుంటున్నారు. ఎటువంటి లింకు డాక్యుమెంట్లు లేకున్నా ఇక్కడ రిజిస్ట్రేషన్లు సులువుగా చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ప్రాపర్టీ ఒకటైతే రిజిస్ట్రేషన్ మరొకటి చేస్తున్నారు. ఇదే అదునుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు ప్రాపర్టీ తనఖా పెట్టి ఉన్న విలువ కంటే ఎక్కువ ఫైనాన్స్ లు, బ్యాంకుల ద్వారా అప్పులుగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రార్ అందుబాటులో లేని సమయంలో ఇంచార్జీలుగా వ్యవహరిస్తున్న వారు ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా నిబంధనలు పాటించకుండా పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని రిజిస్ట్రేషన్ తతంగాలు పూర్తి చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

## ఆఫీసులో హోటల్ వ్యక్తి హల్ చల్..!

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎదురుగా ఉన్న ఓ హోటల్ వ్యక్తి హవా నడుస్తోంది. కార్యాలయంలో చేసే ఎవరి రిజిస్ట్రేషన్లకైనా అతనే సాక్షి గా వ్యవహరిస్తూ ఒక్కో దానికి రూ.300 నుంచి రూ.500, అక్రమ రిజిస్ట్రేషన్ ఐతే మరిన్ని డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిరోజు కనీసం 5 రిజిస్ట్రేషన్లకు అతనే సాక్షి సంతకాలు చేస్తున్నాడంటే అతిశయోక్తి కాదు. ప్రతి రిజిస్ట్రేషన్ కు ఓ రేటును ఫిక్స్ చేసి హోటల్ కేంద్రంగా పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బయట వ్యక్తుల ప్రమేయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా అధికారుల కనుసన్నల్లో జరుగుతుండడం గమనార్హం.



పొంతన లేని సమాధానాలు.. సమర్థించుకుంటున్న సబ్ రిజిస్ట్రార్

సరైన డాక్యుమెంట్లు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగిన విషయంపై సబ్ రిజిస్ట్రార్ జార్పుల కిషన్ నాయక్ ను వివరణ కోరగా 'సదరు పత్రాలు లేకుంటే మాకేంటి.. కొన్నవారు నష్టపోతారని ' సమర్థించుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఏదైనా ఉంటే మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ అధికారులు మీద ఫిర్యాదు చేయాలని ఉచిత సలహాలు ఇస్తున్నాడు. దీన్నిబట్టి చూస్తే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే అక్రమ రిజిస్ట్రేషన్ల తంతు అంతా ఇంతా కాదని తెలుస్తోంది.

## జిల్లా రిజిస్ట్రార్ తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలంలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ఇక్కడ జరిగే తతంగంపై జిల్లా రిజిస్ట్రార్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



# పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్/ గీసుకొండ, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య: పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారుశుక్రవారం వరంగల్ నగరంలోని ప్లాటినం జూబ్లీ పాఠశాల, గీసుగొండ మండలంలోని గీసుగొండ జెడ్పి హెచ్ ఎస్, ధర్మారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్వివరాలు అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు నిర్వహించిన పదవతరగతి పరీక్షకు 9238 మంది విద్యార్థులకు గాను 9223 మంది. 99.8 శాతంతో హాజరు, 15 మంది గైరుహాజరు అయినారనిజిల్లా విద్య శాఖ అధికారి పేర్కొన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలికకు అబార్షన్ ?

తొర్రూర్ మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య) : గత కొంత కాలంగా తొర్రూరు పట్టణంలో ఉన్న కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ అబా ర్షన్లకే అడ్డగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాసుల కోసం కక్కుతి ప డుతూ ప్రైవేట్ హాస్పటల్స్ ధనార్జనే దేయంగా పనిచే స్తున్న జిల్లా వైద్యాధికారులు మాత్రం మొద్దు నిద్ర విడత లేదని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి . తొర్రూరు ప్రాంతంలో ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఏ సంఘటన జరిగినా, ఆ సంఘ టనను కప్పిపుచ్చుకోవడం కోసం సంబంధిత అధికారులను ప్రలోభాలకు గురి చేయడం ఆనవాయితీగా మారిందని వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దానిలో భాగంగానే వైద్యాధికారులు కూడా, జరిగిన సంఘటనలను, మాఫీ చేస్తూ పోతున్నారని, వదంతులు వినిపిస్తున్నాయి. కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీనికి కారణం స్థానిక జిల్లాకు చెందిన వ్యక్తి డిఎం హెచ్ ఓ గా ఉండడం మూలంగానే, ఈ ఘటనలకు కారణం అవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం కూడా సూర్య దినపత్రికలో తొర్రూర్ లో, ప్రైవేట్ వైద్యం బలే పసందు అంటూ కదనం ప్రచూరించినప్పటికీ దానిపై జిల్లా వైద్యాధికారులు ఎలాంటి స్పందన లేకపోవడం, హాస్పిటల్స్ పై ఎలాంటి తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. శుక్రవారం సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో, ఓ మైనర్ బాలికకు అబార్షన్ చేస్తున్నారని సమాచారాన్ని, మీడియా ప్రతినిధులకు తెలియగానే అక్కడికి వెళ్లిన తర్వాత, స్థానిక మెడికల్ ఆఫీసర్ రెవిన్యూ ఆర్ ఐ, పోలీస్ అధికారులు కూడా అక్కడికి రావడం జరిగింది. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లుగా మూడు గంటలసేపు మెడికల్ ఆఫీసర్, డాక్టర్ కూర్చుండే ఛాంబర్ లో కూర్చొని, బయటికి వచ్చిన తర్వాత మీడియా వివరణ అడిగితే, ఘటన జరిగింది వాస్తవమేనని, చెబుతూ ఈ సంఘటనకు హాస్పిటల్ బాధ్యత కాదని, తప్పుడు సమాచారాన్ని అందియడంతో చర్చనీయాంశంగా మారింది. మీడియా గట్టిగా నొక్కి ప్రశ్నించగా సమాధాన్ని దాటవేస్తూ, పోవడం విశేషం. జిల్లా వైద్యాధికారులు స్థానిక మెడికల్ ఆఫీసర్ ,ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిన పరవాలేదు కానీ ప్రైవేటు హాస్పటల్లో సంక్షేమమే తనదిగా పనిచేస్తున్నారని వారు చెప్పిన సమాధానమే పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. చైల్ వెల్ఫేర్ ర్ చైర్ పర్సన్ నాగవాణి వివరణ కోరగా, మేము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై న్యాయ విచారణ చేపట్టి, దుర్మార్గమైన చర్యలకు కొమ్ముకాస్తున్న అధికారులపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని, హాస్పిటల్ దురాగతాలకు కళ్లెం వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?



విచారణ జరుపుతున్న అధికారులు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### ఐనవోలు పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్



ఐనవోలు, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందు తున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న కొందరు సమావేశానికి హనుమకొండకు వెళ్ళగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసు కున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్ల డబ్బాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను సబ్ సెంటర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో శ్రవన్ శాస్త్రికి ఆహ్వానం



నెక్కొండ మార్చి 21: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు జ్యోతిష పం డి తుల ఆధ్వర్యంలో విజ యవాడలో ఈనెల 23 న జరిగే జాతీయస్థాయి వైదిక జ్యోతిష్య సమ్మేళనానికి వరంగ ల్ జిల్లా నెక్కొండకు చెందిన ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు శ్రవన్ శాస్త్రి బూరు గుపల్లికి ఆహ్వానం అందింది.విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజున విజయవాడలో నిర్వహించ నున్న వైదిక జ్యోతిష సమ్మేళనా నికి వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసిన వాస్తు సిద్ధాంతులు, జ్యోతిష్య పండితులను ఆహ్వానించగా వారిలో తనకు చోటు దక్కడం సంతోషంగా ఉందని శ్రవణ్ శాస్త్రి శుక్రవారం తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సరం శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు సెషన్లుగా జ్యోతిష్య సమ్మేళనం నిర్వహిస్తున్నారు. పలు జ్యోతిష్య ,వాస్తు గ్రంథాల రచయిత, దైవజ్ఞరత్న పుచ్చా శ్రీనివాసరావు చేద్రేక్కాణ చక్ర రహస్యాలు,శతాధిక జ్యోతిష గ్రంధ సంకలనకర్త ఆదిపూడి శివ సాయిరామ్ చే జాతక దోషాలు- సులభ నివారణలు,జ్యోతిష గ్రంథ రచయితశ్రీ పాలపర్తి శ్రీకాంత శర్మ తోప్రశ్నా జ్యోతిషం- ఫలితాలు,శ్రీ కంచి కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాంతి లక్కావఝుల విజయసుబ్రహ్మణ్య సిద్ధాంతితో వైదిక జీవనం-అనుసరణీయం అనే అంశాలపై ప్రసంగాలు,శ్రీ శృంగేరి శంకర మఠం - శ్రీ మహాలక్ష్మి ఆలయ ధర్మాధికారి- ఇంద్రకంటి వెంకట గోపాలకృష్ణ శర్మ, రాజమండ్రి కి చెందిన బహు గ్రంథ రచయిత గురురాజేష్ కొటేకల్, పంచాంగ కర్త శ్రీనివాస శశికాంత్ శర్మతో సమకాలిన వాస్తు జ్యోతిష అంశాలపై చర్చ గోష్టి ఉంటుందన్నారు.ప్రముఖ వైదిక జ్యోతిష వాస్తు పండితులతో నిర్వహించే ఈ సమ్మేళనం కో ఆర్డినేటర్ డాక్టర్ డి విశ్వనాథ్ నుండి ఆహ్వానం అందినట్లు శ్రవణ్ శాస్త్రి తెలిపారు.

## మండలంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

### రెండు కేంద్రాల్లో 359 మంది విద్యార్థుల హాజరు

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

### ఒకే ఒక్క విద్యార్థి గైర్హాజరు



గణపురం రూరల్ మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగాప్రారంభమయ్యాయ. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12.30 వరకు కొనసాగాయి. మండలంలో గణపురం మోడల్ స్కూల్, చెల్పూర్ ఉన్నత పాఠశాలలో రెండు చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మోడల్ పాఠశాలలో 185 మంది విద్యార్థులు, చెల్పూర్ పాఠశాలలో 175 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావాల్సి ఉండగా మోడల్ పాఠశాలలో ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యారు. మొత్తం రెండు సెంటర్లలో కలిపి 360 మంది హాజరు కావాల్సి ఉండగా 359 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించి విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి పరీక్షా కేంద్రాల ప్రాంగణంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.





## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి మర్చి 21మేజర్ న్యూస్ సూర్య : నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు కళ్ళేబోయిన భద్రయ్య కు 50000/గౌరమ్మ 60000/సనప సూర్య నారాయణ 25000/పోలేబోయిన సృజన 60000/పూనెం లోకేష్ 60000/అక్షరాలా మొత్తం రూపాయలు (2, 55000/- ) రెండు లక్షల రూపాయలు చెక్కులను బాధితులకు అందించారు.ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , సింగిల్ విండో డైరెక్టర్ రంగర బోయిన జగదీశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి,అనుమాండ్ల రాజి రెడ్డి,సోషల్ మీడియా మండల ఇంచార్జి గజ్జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక



రఘునాథపల్లి మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని జిబి తండా మహిళా కాంగ్రెస్ కమిటీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకుశుక్రవారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నిక కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలుగా ధీరావత్ వినోద రవి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా భూక్యా దేవి, ప్రధాన కార్యదర్శిగా రూపావత్ లత, కార్యదర్శిగా బానోతు రేణుక, కోశాధికారిగా లకావత్ లలిత సభ్యులుగా బానోతు చంద్రకళ, అరుణ, లలిత, లకావత్ లలిత, ధారావత్ సుజాత, రూపావత్ వెన్నెల లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కమిటీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుద్యోగులందరికీ అందని రాజీవ్ యువ వికాస్ పతకం

### రాజీవ్ యువ వికాస పతకానికి ప్రత్యేక వెబ్సైట్ లో అప్లికేషన్ తీసుకోవాలి

### బిఆర్ఎస్ యువజన నాయకులు వావిలాల కిషోర్ కుమార్



ఏటూరునాగారం. మార్చి 21.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులను నిలువు దోపిడి చేయనున్న కాంగ్రెస్ పార్టీ ఈ పథకం యొక్క ఉద్దేశం ఏమిటి కానీ పథకం లో లబ్ధి పొందలేకపోతున్న నిరుద్యోగులు ప్రభుత్వం రేషన్ కార్డులు అందించకపోవడంతో ఒక కుటుంబం లో అంటే ఒక రేషన్ కార్డులో కనీసం నలుగురు చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారు. టీజీఓబిఎంఎంఎస్ లాగిన్ ద్వారా కార్పొరేషన్లకు అప్పగించడం వలన నిరుద్యోగులు చాలా నష్టపోయే అవకాశం ఉంది కార్పొరేషన్ ద్వారా ఇవ్వడం వలన ఒక రేషన్ కార్డులో ఎంతమంది చదువు కున్న నిరుద్యోగులు ఉన్నా కూడా ఒక్కరికి మాత్రమే పథకం వర్తిస్తుంది అనే నిబంధన వెంటనే తీసేయాలి లేనిపక్షంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా స్థానిక సంస్థల్లో మా నిరుద్యోగుల చైతన్యం ఎలా ఉంటుందో క చ్చితంగా చూపిస్తామని ఈ రాజీవ్ యువ వికాసం పథ కాన్ని కార్పొరేషన్ నుండి తొలగించి ప్రత్యేక వెబ్సైట్ ద్వా రా నిరుద్యోగులు అందరూ కూడా ఉపాధి అవకాశాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని బి.ఆర్. ఎస్. యూత్ విభాగం నాయకులు మరియు నిరుద్యోగుల తరపున ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేస్తున్నాము లేదంటే రానున్న స్థాని క సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యొక్క పతనాన్ని ఆపడం ఎవరి తరం కాదు ఇప్పటికే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని మా యమాటలు చెప్పి గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ వారి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్దాం అన్నారు.

## ఎల్ఆర్ఎస్ 25 శాతం సబ్సిడీ ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం

-మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్

అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్

-జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి21,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రవ్యా ప్తంగా జరుగుతున్న ఎల్ఆర్ఎస్ పథకం పై హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, అన్ని జిల్లాల కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లు,డిపిఓలు,డిటిసిపి లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్, 25 శాతం సబ్సిడీ ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఈ పథకాన్ని క్షేత్రస్థాయి లోగ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్యాలయాలలో విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్ క్రమబద్ధీకరణ పత్రాలను అందజేయాలన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకంపై క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించి ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఫీజులు తీసుకోవడం జరుగుతుం దన్నారు.ఫీజు చెల్లించిన వారికి ప్రొసిడింగ్ కాపీలను వెంటనే అందించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, ఎల్ఆర్ఎస్ పథకం లో అర్హులైన వారికి మున్సిపల్ పంచాయతీరాజ్ సిబ్బంది స్వయంగా కాల్ చేసి చైతన్యపరిచి ఫీజు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్,రవీందర్, నరేష్ రెడ్డి, ఉదయ్ కుమార్, డిటీసీపీఓ సాయి రామ్, డివిజనల్ పంచాయతీ అధికారులు పుల్లారావు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో యువకులకే అధిక ప్రాధాన్యత

నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



రాయపర్తి,మార్చి 21(మేజర్ న్యూస్ సూర్య):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో యువత కీలకపాత్ర పోషించారని అన్నారు.యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని,అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకపోవాలని కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో, యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ వికాసం పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండి మహిముద్,ఉబ్బని నవీన్, కందుకూరి కృష్ణ, పీరని ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి

### విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వాడినట్లు గుర్తిస్తే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 21 (మేజర్ న్యూస్): సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డిఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రొబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుగ్నేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేగంగా జరుగుతున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

**ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ**

**ఇప్పటివరకు రుసుము చెల్లించిన వారు 2415**

**శుక్రవారం ఒక్క రోజే 200 మందికి ప్రొసీడింగ్ లు అందజేత**

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, మార్చి 21 ,మేజర్ న్యూస్ సూర్య: అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ.. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణ చేస్తున్నారన్నారు .ఇప్పటి వరకు జిల్లా లో 2415 మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కి రుసుము చెల్లించారని , ఈ ఒక్కరోజే 200 మందికి ప్రొసీడింగ్ అందించామన్నారు. మిగతా వాటికి కూడా త్వరగా క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసి ప్రొసీడింగ్ లను జారీ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా సిబ్బంది ప్రోత్సహించాలని పేర్కొన్నారు.సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9948187334, .అలాగే జనగామ పురపాలక సహాయ కేంద్రం నంబర్ 8978207205 లలో సంప్రదించవచ్చని తెలిపారు. కాగా శుక్రవారం పురపాలక ముఖ్య కార్యదర్శి దాన కోషోర్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పైన పలు సూచనలు ఇచ్చారు . విసి లో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి

### ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి

### అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 21 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సాప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డిఎం జిసిసి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# శాస్త్ర సాంకేతిక అంశాలలో విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ఐనవోలు, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలలో రాణించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాల పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్ట్రెంథనింగ్ ఎఫ్ఎల్ఎన్ త్రు ఏఐ టూల్స్ వినియోగంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) సంబంధించిన అంశాలపై విద్యార్థులు కంప్యూటర్ ను ఆపరేట్ చేస్తుండగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్, గణిత అంశాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం పెంపొందించేలా ఉపాధ్యాయులు తెలియజేయాల న్నారు. పాఠశాలలో అదనపు అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలకు సంబంధించిన వివిధ తరగతి గదులు, కిచెన్ షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల కొనుగోలు చేసిన క్రీడా సామాగ్రిని పరిశీలించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పాఠశాలకు వచ్చిన పలువురు స్థానికులు సాగు, తాగునీరు తో పాటు వీధిదీపాలు, దివ్యాంగుల పింఛన్, తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అక్కడే ఉన్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు ను స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.





### అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్...

కక్కిరాలపల్లి లోనిగ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన వివరాలను స్థానిక అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసు కున్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలలోనికి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఆర్ఐ మల్లయ్య, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బయో మందులు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

### 6లక్షల రూపాయల బయోమందులు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఏటూరునాగారం

### ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ

ఏటూరునాగారం. మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: నకిలీ విత్తనాలు, అనుమతులు లేకుండా బయో మందులు విక్రయిస్తున్న వారిపై పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపే దిశగా చర్యలు చేపట్టింది. కాగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్సై తాజుద్దీన్ గురువారం రోజున పోలీస్, అగ్రికల్చర్ శాఖ అధికారులు సంయుక్తంగా అనుమతులు లేకుండా బయో మందులు నిలువ చేసి ఉంచిన ఒక ఇంటి లో అర్ధ రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 6 లక్షల విలువ గల బయోమందులను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశారు కాగా ఇందుకు సంబంధించిన వివరాలను ఏటూరునాగారం . ఎస్. పి .శివం ఉపాధ్యాయ ఏటూరు నాగారం ఏ ఎస్ పి కార్యాలయంలో శుక్రవారం రోజున మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కందిచర్ల గ్రామం కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఆకుల వారి ఘనపురం కాలనీలోని (ఇంటి నెంబరు.12-364) అనే ఇంటిలో అద్దెకు ఉంటూ ఎలాంటి అనుమతులు లేకుండా బయోమందులు నిల్వచేసి వెంకటాపురం చెర్ల ప్రాంతాలలో విక్రయాలు జరుపుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రోజు అర్ధ రాత్రి సమయంలో పోలీస్, అగ్రికల్చర్ శాఖల ఆధ్వ ర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించి అనుమతులు లేకుండా నిలువ చేసి ఉంచిన 410 లీటర్ల ద్రవపదార్ధం, 30 కేజీల ఘనపదార్ధం గల బయోమం




దులను పట్టుకోవడం జరిగిందన్నారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న బయోమందు లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అలాగే అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వ్యక్తిపై శాఖా పరమైన కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. ఈ ఆకస్మిక దాడులలో అనుమతులు లేకుండా బయోమం దులు విక్రయిస్తున్న వ్యక్తి వద్ద నుండి అ్క39ృఎ3287 అనే వ్యానును స్వాధీనం చేసుకోవడం జరిగిందని అలాగే పట్టుబడిన బయోమందుల విలువ ఆరు లక్షలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మా ట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు, నకిలీ మందులు, అనుమతులు లేకుండా బయోమందులు విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అలాగే యువత ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగులు పాల్పడిన, నిర్వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



### యాదవ శంఖారావ సదస్సును

## విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్

రఘునాథపల్లి మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య:-ఈనెల 28న జనగామ జిల్లా కేంద్రం ఎన్.ఎం.ఆర్ గార్డెన్ నందు జరుగు యాదవ శంఖారావ సదస్సుకు యాదవులు పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని యాదవహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కోమల్లలో జరిగిన సన్నాహక సమావేశానికి మండల ఇన్చార్జి నర్మెట మండలం యాదవ కుల పోరాట సమితి అధ్యక్షుడు చెవుల రాజు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు ప్రభుత్వం నుండి రావలసిన న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకొనుటకు జిల్లా కేంద్రంలో ఈ నెల 28న జరుగు సదస్సుకు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతున్నారని యాదవులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమల్ల గ్రామ యాదవులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జడ్పీ సీఈవో



కాటారం, మార్చి 21, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ, జెడ్ పి ఎస్ ఎస్, తెలంగాణ గురుకుల పాఠశాల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను భూపాల్ పల్లి జడ్పీ సీఈవో (ఏ సి ఎల్ బి) విజయలక్ష్మి పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు రాయడాన్ని పరిశీలించారు. విద్యా ర్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు సౌకర్యాలు ఉన్నాయా అని అధికరణం అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. విజయలక్ష్మి వెంట ఎంపీడీవో అడ్డూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

స్టేషన్ ఘనపూర్, మార్చి21,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోమార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో మార్కెట్ లోని వివిధ అభివృద్ధి పనుల గురించి చర్చించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని చైర్పర్సన్ తెలిపారు. అలాగే రాబోవు సంవత్సరం బడ్జెట్ అంచనాలను అందరితో చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రతి ఒక్కరు మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రయోగశాలగా గంగదేవి పల్లి

### పంచాయితీ రాజ్ శాఖ కో ఆర్డినేటర్ అసోసియేట్

### ప్రొపెసర్ - మురారి లాల్ శర్మ

### గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులపై పరిశీలన

### గ్రామాన్ని సందర్శించిన రాజస్థాన్ బృందం

గీసుగొండ మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని గంగదేవిపల్లి గ్రామము జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామంగా ఎంపికై పలు గ్రామాల అభివృద్ధికి ప్రయోగశాలగా పనిచేయటం అభినందనీయమని రాజస్థాన్ రాష్ట్ర పంచాయితి రాజ్ శాఖ కో ఆర్డినేటర్ అసోసియేట్ ప్రొపెసర్ మురారి లాల్ శర్మ అన్నారు. కన్సల్టెంట్ కో ఆర్డినేటర్ పునీత్ మౌర్య,జిల్లా పరిషత్ సభ్యులు, బ్లాక్ పరిషత్ సభ్యులు,సర్పంచులు, ఊప సర్పంచ్,వార్డు సభ్యులు, అడ్మిని స్ట్రేటర్ లు తో కూడిన 21 మంది సభ్యులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గంగదేవిపల్లి గ్రామ అభివృద్ధిని క్షేత్ర స్థాయి లో పరిశీలించటానికి తెలంగాణ స్టేట్ పంచాయితి రాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ సెంటర్ హెడ్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. జిపిడిపి ప్లాన్, నరేగా పనులను పరిశీలించటానికి వచ్చినట్లు వారు తెలిపారు. గ్రామ ములో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో చేపట్టిన రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం, మధ్యహ్నం భోజనం, పంట చేను వద్ద నిర్మించిన ఫారం ఫౌండ్, తీగ తోటల పెంపకాన్ని పరిశీలించారు.పలు వీదుల్లో పర్యటించి గ్రామస్తులను రాం, రాం బాయి, బహైన్ అని సంబోధిస్తూ ఆప్యా యంగా పలకరించారు.అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో గంగదేవిపల్లి గ్రామాభివృద్ధికి ముందస్తుగా తయారు చేసుకున్న ప్రణాళికలు,వాటి రూపకల్పన,అమలు, గ్రామస్థుల భాగస్వామ్యం,కేంద్ర, రాష్ట ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం, గ్రామములో యం జి యన్ అర్ ఈ జి యస్ లో చేపట్టిన పనుల గురించి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి వారికి వివరించారు.దేశంలోని పలు రాష్ట్రాల ప్రతినిధులు గ్రామాన్ని సందర్శించారని వివరించారు .రాష్ట్రపతి అబ్దుల్ కలాంచే శుభ్రం అవార్డు అందుకున్నమ న్నారు. శుభ్రం అవార్డు తో పాటు గ్రామానికీ ఇప్పటివరకు 19 రాష్ట్ర,జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని,మూడు సార్లు ప్రధాని మోడీ గంగదేవిపల్లి






అభివృద్ధిని గురించి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో వంద శాతం ముందు వుంటామని తెలిపారు.గ్రామములో 30 సంవత్సరాలుగా మధ్యనిషేధం అమలులో వుందన్నారు.20 సంవత్సరాల క్రితమే లిచ్ పిట్(రెండు గుంతల)విధానం తో మరుగు దొడ్లు నిర్మంచుకున్నామన్నారు.గ్రామములో ఏర్పాటు చేసుకున్న వివిధ కమిటీల్లో ప్రతి కుటూంబ సభ్యున్ని భాగస్వామి చేయటం తో ఐకమత్యాంతో అభివృద్ధి సాధ్యమైంది అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ సీఈవో రాా రెడ్డి,స్వచ్ భారత్ కన్సల్టెంట్ శ్రీనివాస రావు, ట్రైనింగ్ మేనేజర్ లు కూసం రాజమౌళి,కర్నాకర్,ఎంపిడిఓ వి.కృష్ణవేణీ, ఎంపీఓ అడేపు ప్రభాకర్, ఏపీయం చంద్రకాంత్, యన్ ఐ అర్ డి ప్రతినిధి నిమ్మల శేఖర్,క్లస్టర్ టి ఎ లు సుధాకర్,సురేష్, ఈసి శ్రీలత,పంచాయితి కార్యదర్శి సునీత,స్వయం సహా యక సంఘం సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



ఐనవోలు, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నేలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

### చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్...

పున్నేలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా పాఠశాల ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలివేంద్రం నిర్వహణ బాగుండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, స్థానికులు పాల్గొన్నారు.





# వడ దెబ్బ తగలకుండా తగు చర్యలు



### మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

లింగాల ఘనపురం, మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య:వడ దెబ్బ తగలకుండా చేపట్టాలిసిన కార్యాచరణ మీద అన్ని మండలాలో వివిధ శాఖల కు చెందిన అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం లింగాల ఘనపూరం ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత నియమాలు పాటిస్తూ జన సంద్రం ఉండే చోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు . మండలంకి సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలు అతి జాగ్రత్త గా ఉండాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎస్సై, ఎంపీడీఓ, మెడికల్ అధికారి తో కలిపి టాస్క్ ఫోర్స్ కమిటీ ని నియమించామని చెప్పారు. వడ దెబ్బకు గురి అవుతే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు .వడ దెబ్బకు ఏ ఒక్కరు గురి కాకుండా ఏ ఏ సమయం లో బయటికి రావాలో ఎప్పటికప్పుడు ప్రజలకి అవగాహన కల్పిం చాలన్నారు. అనంతరం ఈ జి ఎస్ పనుల గురించి మండలానికి ఉన్న టార్గెట్ ప్రకారం గా ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.క్లస్టర్ లెవల్ మీటింగ్ లను ఎప్పటికప్పుడు నిర్వహించాలని తెలిపారు. సాగు నీరు సమస్యలు దృష్టికి రాగానే వెంటనే వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయి సందర్శన చేసి సమస్యను పరిష్కరించి వాస్తవలను రైతులకు తెలియ జేయాలన్నారు .మండలం లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అవగాహన కల్పించి రాయితీ ని వినియోగించు కునేలా ప్రోత్సహించా లన్నారు. ఎవరైతే రుసుము చెల్లించారో అట్టి వాటికి క్షేత్ర స్థాయి పరిశీలనను పూర్తి చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. టాక్స్ కలెక్షన్ ఎంత అయ్యింది అని పంచాయతీ రాజ్ చట్టం



ప్రకారం రెడ్ నోటీస్ ను ఎంత మందికి ఇచ్చారు అని పంచాయతీ రాజ్ సెక్రటరీ లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు .టాక్స్ తో పాటు నీటి పన్ను ను కూడా వంద శాతం వసూలు చేయాలన్నారు . సమావేశం లో మండల తహసీల్దార్ రవీందర్, స్పెషల్ అధికారి హతీరాం,ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, మెడికల్ అధికారి రవి తేజ తదితరులు పాల్గొన్నారుఅనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ప్రజావాణి దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని, అలాగే ధరణి లో పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలనీ తహసీల్దార్ రవీందర్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధించిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## రాయపర్తి లో ప్రశాంతంగా పది పరీక్షలు

రాయపర్తి,మార్చి 21(మేజర్ న్యూస్ సూర్య):మండలంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష లు శుక్రవారం ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ మాముసూరి శ్రీధర్ తెలిపారు.మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఉండగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 191 మంది విద్యార్థులకు గాను 191 మంది విద్యార్థులు,టీ.ఎస్ డబ్ల్యూఆర్ఎస్ లోమొత్తం 200 మంది విద్యార్థులకు గాను 200 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు పరీక్ష కేంద్రాలను డివో సి హెచ్ కృష్ణమూర్తి, సిఎస్ వేణు, డి వో సునీత,సిఎస్ బి .ప్రభాకర్, తహసిల్దార్ శ్రీనివాస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## బాలికా సంరక్షణకు మరిన్ని కార్యక్రమాలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య; సమాజంలో మార్పు కోసం బాలిక సంరక్షణకు బైక్ ర్యాలీ నిర్వహించామని, బాలికా సంరక్షణ కు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ వద్ద సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా అంబేద్కర్ జంక్షన్, నక్కలగుట్ట, కాళోజీ జంక్షన్, అదాలత్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంది. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బాలికా సంరక్షణ కోసం నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, మహిళా పోలీసులకు అభినందనలు తెలిపారు. బాలికా సంరక్షణ పై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలిక సంరక్షణకు సంబంధించి మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలిక సంరక్షణ కార్యక్రమాలను సమాజంలో మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మహిళా పోలీసులు మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజంలో మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బాలికా సంరక్షణకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డెమో అశోక్ రెడ్డి ,మహిళా పోలీస్ షీ టీమ్,భరోసా ఇన్స్పెక్టర్లు సుజాత, సువర్ణ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న, సిడీపీవో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, మెప్మా అధికారి రాజేష్ గౌడ్, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ కళ్యాణి, బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత విభాగం, ఐసిపిఎస్, చైల్ హెల్ప్ లైన్ విభాగాలు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి




## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 21 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటు నందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్≈ సమీక్షించారు.ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, మూడవ త్రైమాసికానికి రూ.3040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని తెలిపారు. వ్యవసాయ రుణాలకు గాను 70.89 శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.3 శాతం ప్రాధాన్యత రంగాలకు 59.31 శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.72 కోట్లకు గాను 2399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.76 కోట్లు కాగా, రూ.640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారుమైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా



కొత్త ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళా లను ఏర్పాటు చేయాలన్నారు వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీ బ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు .నాబార్డు వారి 2025- 26 సంవత్సరంకి సంబందించిన పోటీన్షియల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు సమన్వయ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ భవనాన్ని నర్సింగ్ విద్యార్థులకు కేటాయించాలి




## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 21 మేజర్ న్యూస్: నర్సింగ్ విద్యార్థుల



కోసం ఆయుష్ భవనాన్ని తరగతుల నిర్వహణ కోసం తాత్కాలికంగా వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం పై కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏ ఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## మనలో సోదర భావాన్ని పెంపొందించేందుకు

## ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది

## ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట



కాజీపేట, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య: మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖాజీపేట దర్గాలో నిర్వహించిన ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని, మేయర్ గుండు సుధారాణి గారు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుసుర్ పాషా ,జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య,పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని,పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 7 ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రక్రియలో వేగం పెంచండి

## జడ్పీ సీఈఓ రాంరెడ్డి



గీసుగొండ మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య) ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి లబ్ధిదారులకు సూచించారు.శుక్రవారం కొనయమాకుల గ్రామంలో ఎల్ వన్ లో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా డబ్బులు లేక ఇళ్లు మొదలు పెట్టలేదని కొందరు జడ్పీ సీఈఓ దృష్టికి తీసుకువెళ్లడం ఆయన స్పందించారు.మహిళా సంఘం ద్వారా వారికి లక్ష రూపాయల రుణం మంజూరు చేసి ఇవ్వాలని ఏపీఎం సురేష్ కుమార్ ను ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి,ఏపీఎం సురేష్ కుమార్, కార్యదర్శులు హేమలత,శ్రీదర్, స్వప్న, ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు వజ్ర రాజు,లకిడే తిరుపతి, పిసాల రాజేశ్వరరావు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే పిఏసిఎస్ లక్ష్యం

కాటారం, మార్చి21, మేజర్ సూర్య న్యూస్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం, అధికార సిబ్బంది కలిసి పనిచేస్తామని ఆ సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారే పల్లి (కే) కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ ఎడ్ల సతీష్ లావాదేవులకు సంబంధించిన లెక్కలను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గం సొసైటీ ఆర్థిక వనరులు పంట, దీర్ఘకాలిక రుణ బకాయిల వసూళ్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై సమీక్ష సమావేశం చర్చించారు. రైతులు వెంకట రాజం గౌడ్ మాట్లాడుతూ కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, డైరెక్టర్లు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, బాసాని హిమాకర్, బండి రమేష్, ఐలి రాజబాబు, చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, మారపాక రాజేశ్వరి, దండ్రు రాజయ్య, రైతులు భూపెల్లి రాజు, కుంభం రమేష్ రెడ్డి, సమ్మయ్య, రాజయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.


## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

### టీఎస్ యుటిఎఫ్ వరంగల్ శాఖ



వరంగల్ మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్- 2024 లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వరంగల్ జిల్లాలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని వరంగల్ డిఆర్ఓ విజయలక్ష్మికి టీఎస్ యుటిఎఫ్ పక్షాన వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్,సుజన్ ప్రసాద రావు ప్రాతినిధ్యం చేశారు.అలాగే వరంగల్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సుమారుగా 6 నెలల పైగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతిపత్రం అందచేశారు.

## లో వోల్టేజ్ సమస్యను తీర్చిన విద్యుత్ అధికారులు



కాటారం, మార్చి 21 , మేజర్ సూర్య న్యూస్:మండలంలోని మద్దలపల్లి గ్రామపంచాయతీలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను తీర్చేందుకు ట్రాన్స్ఫార్మర్లను ట్రాన్స్ కో అధికారులు బిగించారు. శుక్రవారం భూపాలపల్లి ట్రాన్స్కో డి ఈ ఈ పాపిరెడ్డి మద్దులపల్లి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన డి టి ఆర్ ను ప్రారంభించారు. గత కొంతకాలం నుండి మలహర్ మండలం రుద్రారం సబ్ స్టేషన్ నుండి మద్దులపల్లికి విద్యుత్ సరఫరా జరుగుతుండేది. గత వారం రోజుల నుండి లో వోల్టేజ్ సమస్య కావడంతో కట్టల మోపింగ్ షాప్ యజమాని ఎస్ కే బాజీ, గ్రామస్తులతో విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ట్రాన్స్ కో అధికారులు కాటారం సబ్ స్టేషన్ నుండి విద్యుత్తు సరఫరా చేసి ట్రాన్స్ఫార్మర్ ను బిగించారు. కాటారం ఏ డి ఈ నాగరాజు, సబ్ ఇంజనీర్ ఉపేందర్ లైన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కాంత్, లైన్ మెన్ చంద్రమౌళి, అసిస్టెంట్లు రమేష్, మహేష్ ను పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

### సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్



టేకుమట్ల మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని దీక్షలో కూర్చున్న బహుజన్ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ గౌడ సంఘ నాయకులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ఈ సందర్భం గా పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 350 సంవత్సరాల క్రితమే తాటికల్లు అమ్మితే పైసలు వస్తాయి కొట్లాడితే రాజ్యం వస్తదని ఈ తెలంగాణ మట్టి పైన దొరల దోపిడీ పీడన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మంగలి మాసన్న కుమ్మరి గోవిందు మాదిగ మైసన్న చాకలి సర్వాయి దూదేకుల పీర్ మహ్మద్ పీడిత బహుజన కులాలను ఏకం చేసి కూలీల శ్రమ దోచుకునే దొరల గడీలపై గెరిల్లా దాడులు చేసి దొరల గడీల్లోని ధాన్యాన్ని పేద ప్రజలకు పంచి పీడిత బహుజన కులాలకు గంజిలో మెతుకై దొరలకు కంటిలో నలుసై దొరలను జాగిర్ధర్ జమిందార్ దేశ్ముఖ్ లను గడగడలాడించిన కోటలను స్వాధీనం చేసుకొని గోల్కొండ కోట పైన బహుజనుల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసిన మహోన్నత శిఖరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు పాపన్న సహచరుడు చాకలి సర్వాయి గెరిల్లా యుద్ధంలో అమరత్వం పొందినప్పుడు తల్లడిల్లిన పాపన్న తన పేరు ముందు సర్వాయి పాపన్న గౌడ్ గా నామకరణం చేసుకొని తన ప్రాణ మిత్రుని రుణం తీసుకున్నాడు పాపన్న సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బహుజన రాజ్యాన్ని సాధించి సర్వాయి పాపన్న కలలు కన్నా దోపిడీ పీడన అవమానాలు లేని అణగారిన వర్గాల రాజ్యం కోసం ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు ఏకమై తెలంగాణలో బహుజన రాజ్యం సాధించాలని అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న పేరు జనగామ కు పెట్టాలని న్యాయమైన డిమాండ్ కు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామికవాదులు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు విద్యార్థి మేధావులు అండగా ఉండాలని ఆయన కోరారు.



## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం వేడుకలు

కాటారం, మార్చి 21, మేజర్ సూర్య న్యూస్: ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాటారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థలాలలో చెట్ల మొక్కలను నాటారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఓ లు సురేందర్, శ్రీనివాస్, ఎఫ్ ఎస్ ఓ పి చంద్రశేఖర్, ఎఫ్ బి ఓ జయలక్ష్మి, రాజ్ కుమార్, సంజీవ్,రాజేందర్, అశోక్, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, డి ఈ ఓ రవికుమార్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### రైతులకు సాగు నీటి సమస్య లేకుండా చేయాలి

### జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగపూరి స్వరూప



స్టేషన్ ఘనపూర్, మార్చి21,మేజర్ న్యూస్(సూర్య): ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో మండలంలోని ప్రతి గ్రామంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగపూరి స్వరూప అధికారులను ఆదేశించారు.శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో డీపీవోసమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పెండింగులో ఉన్నటువంటి ఇంటి,నల్ల పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేయాలని సంబందిత అధికారులతో అన్నారు.అదేవిధంగా ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన ఫీజు మార్చి 31 లోపు చెల్లించిన వారికి 25 శాతం డెబిట్ వస్తుందన్నారు.ఈ విషయాన్ని అధికారులు ఎల్ ఆర్ ఎస్ చెల్లించే వారికి తెలియపరచాలన్నారు.అదేవిధంగా రైతులకు సాగు నీటి సమస్య లేకుండా చేయాలని వారి పంట పొలాలకు సాగు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అలాగే గ్రామాలలోని ప్రధాన కూడలులలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ,మిషిన్ భగీరథ ఇంట్రా డిఈ కరుణ్ కుమార్,మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్,ఎంపీఓ నర్సింగరావు,ఇరిగేషన్ శాఖ ఏఈ యాసర్,ఎస్సై వినయ్ కుమార్,వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి: ఎంపీడీవో సుమన్

### గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన పంచాయతీ కార్యదర్శి సన్మానం

జఫర్ ఘడ్, మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితన పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమన్, ప్రత్యేక అధికారి వై రాధా కిషన్ లు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో గల అభివృద్ధి పనులపై





ప్రత్యేకధికారి వివరాలు సేకరించి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలనీ ఆదేశించారు. అదేవిధంగా గతంలో ఉప్పుగల్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన రాజశేఖర్ ఇటీవల వెలువడ్డ గ్రూప్ - 1, 2, 3, 4 లలో మెరుగైన ఫలితాలు సాధించారు. గ్రూప్ 1, 467 మార్కులు, గ్రూప్ -2 లో రాష్ట్ర స్థాయి 8 వ ర్యాంకు సాధించడంతో రాజశేఖర్ ను అధికారులు ఉప్పుగల్ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శంకరయ్య, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ బాబు వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది హాజరైనారు.

# సాగునీటి కాలువలు పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలం



### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

జఫర్ గడ్, మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య:సాగునీటి కాలువలు, ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. శుక్రవారంమండలంలోని తిమ్మాపూర్, హిమ్మత్ నగర్, తమ్మడపల్లి జి, మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ల ఆధ్వర్యంలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు, ఎండిన పంటలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి చేయవలసిన కాలువలు పెయింటింగ్ లో ఉండడం వల్ల , భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండి రైతాంగం పూర్తిగా ఇబ్బందులే పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరోగ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ఒకటి రెండు అమలు చేసి మిగితా గ్యారెంటీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. అర్హులైన పేదలందరికీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్వే చేస్తుంటే గ్రామాలలో అనేక సమస్యలు బయటపడుతున్నాయని అన్నారు. గ్రామాల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల, ఎక్కడి సమస్యలు అక్కడనే పేరుకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, ఎండి ఎండి షబానా,కాట సుధాకర్ ,యాతం సమ్మయ్య, నీరెడ్డి కొమురయ్య, తాటికాయల రేణుక, వడ్లకొండ రాజు, ఎర్ర రవి ,సాకి నర్సింగ్ ,ఎండి అలీమ్ ,సుధాకర్, జల్లెల శీను, నల్ల తీగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్

### ముప్పై ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండలంలో ని అంకుషాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్త పండగ అనిల్ ఇటీవల మృతి చెందగా, అంతిమయాత్రలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొని పాడ మోసిన సంగతి తెలిసిందే. ఈరోజు కీర్తిశేషులు పండుగ అనిల్ దశదినకర్మ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టేకు మట్ల మండల అధ్యక్షు డు కోటగిరి సతీష్ గౌడ్, నాయకులు కలిసి యు వజన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు అనిల్ కుటుంబానికి అండగా నిలిచి 35 వేల రూపా యల ఆర్థిక సాయం అందజేసి, మృతుడి కుటుంబాలకు ఎల్లవేళలా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు మండ ల కాంగ్రెస్ పార్టీ అం డగా ఉంటుందని భరో సా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుం బాల్లో ఎవరికి ఆపద వచ్చినా.కష్టాల్లో ఉన్న అండగా నిలుస్తున్న జిల్లా మండల యువజ న కాంగ్రెస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులందరికీ ఈ సందర్భంగా సతీష్ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, దొంతుల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నూనేటి రమేష్, మండల నాయకులు వంగా నరేష్ , కోరే చందు, కుమ్మరి కుమార్, నాంపల్లి వీరేశం, లడ్డునూరు ఐలయ్య, అల్లం ఓదెలు, నాన వీన రాజు, కాంగ్రెస్ నాయకులు.యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబాన్ని పరామర్శించి చేయూత అందించిన టిఆర్ఎస్ పార్టీ

గోవిందరావుపేట, మార్చి 21 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన జన్నారపు సాంబయ్య గత కొన్ని రోజుల క్రితం చనిపోవడం జరిగింది. విషయాన్ని చల్వాయి టిఆర్ఎస్ పార్టీ ద్వారా తెలుసుకొని ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమరి లక్ష్మణ్ బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు, మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు, గోవిందరావుపేట మండలం పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో జన్నారపు సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జన్నారపు సాంబయ్య కుటుంబ పరిస్థితులను చూసి చలించిన మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, టిఆర్ఎస్ పార్టీ మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బైకానీ ఓదేలు, కొంపెల్లి కృష్ణారెడ్డి, దర్శనాల సంజీవ, గూడూరు శ్రీనివాస్, గోద కనకయ్య, గజ్జల రంజిత్, కుర్సపల్లి విజయ్, మీస రవి, మోహన్ రాథోడ్, పక్రుద్దీన్, కె హరిబాబు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు సన్మానం



తాడ్వాయి మర్చి 21మేజర్ న్యూస్ సూర్య : మండల నూతన తాహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు ను శుక్రవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసీ శాలువతో సత్కరించి ఘన సన్మానం చేసిన ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోర్నబెల్లి సావిత్రి,కోర్ణబెల్లి పద్మ,వార్డ్ మెంబర్ రేగ శ్రీదేవి,పాయం నిర్మల, గ్రామా కమిటీ అధ్యక్షురాలు రేగ జయ,పాయం కరుణ,రేగ అనూష,రేగ స్వాతి , తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 21 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో శుక్రవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ తెలిపారు. 3449 విద్యార్థులకు 3441 మంది విద్యార్థులు హాజరయ్యారనీ సింగరేణి పాఠశాల ,ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కాటారం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో వైద్యం, విద్యుత్ రవాణా సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు శాఖ బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్యం పనులు చేపట్టడంతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

# ఎస్‌టిపిల ఏర్పాటుకు స్థలాల పరిశీలన చేయండి



**నగర మేయర్ గుండు సుధారాణి**

**స్థల పరిశీలన ప్రాంతాల ను క్షేత్ర స్థాయి లో సందర్శన**



వరంగల్ టౌన్ ,మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) ఏర్పాటు లో భాగంగా ఏర్పాటు చేయనున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లకు స్థలాల పరిశీలన చేయాలని నగరం మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఎస్ టి పి ల ఏర్పాటు కోసం నగర పరిధి ఆరేపల్లి ప్రాంతం లో గల అగ్రికల్చర్ కేంద్రం వారి వ్యవసాయ క్షేత్రం, బొల్లి కుంట ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎస్ టి పి ల ఏర్పాటుకు గుర్తించబడిన జోన్ లలో ఇప్పటికే కొన్ని స్థలాలను ఎంపిక చేయడం జరిగిందని మిగితా ఎస్ టి పి ల ఏర్పాటు కు స్థలాల గుర్తింపు చేపట్టాల్సి ఉన్నందున అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ లు శ్రీనివాస్, మహేందర్, డి ఈ లు రంగారావు, కృష్ణ మూర్తి ,కన్సల్టెంట్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**ఉమ్మడి మండల వ్యాప్తంగా రెండు కేంద్రాలు ఏర్పాటు**

**తొలి రోజు నూరు శాతం మంది విద్యార్థుల హాజరు : ఎంఇఓ ప్రభాకర్**



రేగొండ,మార్చి 21, మేజర్ న్యూస్(సూర్య) : మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉమ్మడి రేగొండ మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్కు 300 మందికి 300 మంది విద్యార్థులు హాజరై నూరు శాతం నమోదు అయినట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో 180కు గాను 180, రంగయ్య పల్లి లో 120 కి గాను 120 మంది విద్యా ర్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు. రేగొండ కేంద్రంలో కృష్ణకుమారి, రంగయపల్లిలో వెంకటేశ్వర్లు పర్యవేక్షణ అధికారులుగా ఉండి ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్ష నిర్వహించినట్లు ఎంఇఓ ప్రభాకర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో 144సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.

## వేల్పుల సురేష్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు



గీసుగొండ మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య)రంజాన్ మాసం సందర్భంగా గీసుకొండ మండలములోని మచ్చాపూర్ గ్రామములో 2001-02 పదవతరగతి విద్యార్థులు వేల్పుల సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ రంజాన్ మాసం హిందూ ,ముస్లిం ల మధ్య త్యాగం,సహనానికి ప్రతీక అని,సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం ను పెంపొందించే పర్వదినంగా రంజాన్ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమములో ఇమామ్ యౌ. డి.ముఫిజ్, అశ్రుఫ్, మైముద్ పాషా,రఫీ,అరసం అనిల్, గటికే నాగ రాజు,మర్రి కుమార స్వామి,దేవుప్లపల్లి రఘునాథ్, పాలడుగుల రాజు,గోనె రాజు,గ్రామస్థులు రమేష్,ముదిగొండ శ్రీనివాస్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజు దీక్షను ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపి చల్లా సుధీర్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, మార్చి21, మేజర్ న్యూస్ (సూర్య):సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును జనగామ జిల్లాకు నామకరణం చేయాలని శుక్రవారం జనగామ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఒక్క రోజు దీక్షకు మద్దతుగా స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుదీర్ రెడ్డి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ కు పూలమాల వేసి దీక్ష ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సదానందం గౌడ్ , కోరుకొప్పుల మహేందర్ గౌడ్ , ఐలోని సుధాకర్ గౌడ్ బురుగు రవి గౌడ్ , సానాది రాజు , అక్కినపల్లి వెంకటేశ్వర్లు , మారపాక రాములు , మారపాక శ్రీను , తాటికొండ సంపత్ కుమార్ , బలిజ రాజు, తాడూరి సునీల్ , బొల్లం నాగరాజు,పులి రవి, రొయ్యల రాజు, కాసర్ల తిరుమలేశ్, నారబోయినసతీష్, అక్కినపెల్లి సాంబరాజు, చాగంటి అజయ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్య**



స్టేషన్ ఘనపూర్, మార్చి21,మేజర్ న్యూస్(సూర్య): సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనీ నాలుగు ప్రధాన కార్మిక రంగాలైనటువంటి హమాలీ వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్, ట్రాన్స్పోర్ట్ యూనియన్, బీడీ కార్మిక యూనియన్లు శుక్రవారం హైదరాబాదులోని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ దగ్గర కార్మికులు వారి న్యాయపరమైనటువంటి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఉద్దేశంతో మహాధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్యను స్టేషన్ ఘనపూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిర్వహించ తలపెట్టిన ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా అణిచివేయాలనె ఉద్దేశంతో రాష్ట్ర, జిల్లాల వ్యాప్తంగా కార్మికులను, కార్మిక రంగ నాయకులను నిన్న అర్ధరాత్రి నుండి పోలీసుల ద్వారా తీవ్రనిర్భంధాన్ని పెట్టి అక్రమ అరెస్టులు చేయడం జరిగిందన్నారు. ఇట్టి అరెస్టులను సిఐటియు తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించడం మంచిది కాదని అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్నటువంటి టీఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం గడీలపాలనతో నియంతృత్వ నిరంకుశంగా వ్యవహరించిందని, మేము అధికారంలోకి వస్తే గడీల పాలన బద్దలు కొడతామని ఆరు గ్యారంటీలతో పాటు ఏడవ గ్యారంటీగా ప్రజాపాలన అందిస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు అవే ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత టిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నాడు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభించినటువంటి కెసిఆర్ కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దింపి ఏ గతి పట్టించారో నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే విధంగా ప్రజలు, కార్మికులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించకుండా ప్రజాపాలన అందించాలని డిమాండ్ చేశారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశాం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాల ను సందర్శించిన కలెక్టర్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 21 మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభంగా జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్ల



పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న పంట పై రైతు ప్రదర్శన క్షేత్రం

### రైతుల నుండి ఆదరణ పొందుతున్న

### విమల్ సీడ్స్ మొక్కజొన్న విత్తనాలు

నల్లబెల్లి మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలంలో తెలంగాణ రైతు రుణ విమోచన సమితి మాజీ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు రైతులు ఆధునిక హైబ్రిడ్ వంగడాలతో అధిక దిగుబడులు పొందాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన విమల్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటపై రైతు ప ప్రదర్శన క్షేత్రం శుక్రవారం రోజు మండల కేంద్రానికి చెందిన వేల్పుల రవి, వేల్పుల కృష్ణమూర్తి మొక్కజొన్న పంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మిరెడ్డి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విమల్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో హైబ్రిడ్ మొక్కజొన్న రకాలు అయినటువంటి విమల్ జాకి,విమల్ 668 వేసుకోవడం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చు అని ఈ రకాలు ఎండు తెగులును తట్టుకుంటుంది అని, వడగళ్ల వానకు అడ్డం పడకుండా కాడ గట్టితనంతో ఉంటుందని అని అన్నారు. ఈ






సందర్భంగా రవి, కృష్ణమూర్తి రైతులు మాట్లాడుతూ విమల్ జాకీ, విమల్ 668 ఇతర హైబ్రిడ్ రకాల కంటే చాలా బాగున్నాయి అని ఎర్రటి గింజ, సన్ననీ బెండుతో ఉందని ఇలా ఉండడం వల్ల ఎకరాకి 40 నుండి 45 క్వింటాలు దిగుబడి వస్తుందని అన్నారు. ఈ ప్రదర్శన క్షేత్రం అనంతరం రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్ యజమాని శివనాత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు విమల్ సీడ్స్ ఉత్పాదనలు అయినటువంటి హైబ్రిడ్ మొక్కజొన్నలు , మిరుప సన్న రకం అయినటువంటి అఖండ 999, వరిలో సన్న రకం యమునా వేసి రైతులు అధిక దిగుబడి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవత ఆగ్రో కెమికల్స్ వరంగల్ యజమానులు నరేంద్ర కుమార్, మహంత్ స్థానిక బాలాజీ సీడ్స్ యజమాని బిక్షపతి, కంపెనీ ప్రతినిధులు నాగరాజు, రాజు, జన్ను బిక్షపతి, చెంచు వినయ్, తోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి 300 ల మంది రైతులు పాల్గొన్నారు.

## గూడూరులో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



గూడూరు మార్చి 21 మేజర్ న్యూస్( సూర్య ):మహు-బాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్ ఆదేశాల మేరకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ 42% అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు ఎస్సీ రిజర్వేషన్ చట్ట భద్రత కల్పించినందుకు కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడొత్ కొమ్మలు,జిల్లా నాయకులు బుడిగే సతీష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా సహాయ కార్యదర్శి అగ్రేమ్ వీరస్వామి,పట్టణ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మండల నాయకులు పూజారి శంకర్,రసూల్,చీకటి శ్రీనివాస్,మంగిలాల్, బాలు నాయక్,ఎలమందల శ్రీను, సుర గంగయ్య, శ్రీను,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు అజ్మీర మాలు నాయక్,పట్టణ యూత్ అధ్యక్షులు వల్లపు నాగరాజు,వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్..**



కేసముద్రం, మార్చి 21, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ అన్నారు. శుక్రవారం అల్లం గణేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజీవ్ యువ వికాసం పథకంతో రూ.6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ కు యువకుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురి అయిన నిరుద్యోగ యువతకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూ మరోవైపు ఉపాధి అవకాశాన్ని పెంపొందిం చడం కోసం రుణాలు అందించడం హర్షణీయం అన్నారు. ఈ పథకం కు సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఇన్చార్జిలకు, బీసీ కమిషన్ చైర్మన్లకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన నిరుద్యోగ యువకులకు ఈ పథకం కోసం ఏప్రిల్ 5 వరకు గడువు ఉందని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతకు రుణాలు పొందేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో, బ్యాంక్ అకౌంట్ బుక్, ఫోన్ నెంబర్ తో కూడిన దరఖాస్తులను సంబంధిత కార్యాలయం లో అప్పగించాలని అల్లం గణేష్ తెలిపారు.

# అక్రమ అరెస్టులను ఆపాలి



**- జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

మరిపెడ,మార్చి 21,మేజర్ న్యూస్(సూర్య):కార్మిక సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో కార్మిక సంఘాల నాయకులు దుండి వీరన్న, కొండ ఉప్పలయ్య,జినక సైదులు ను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు.మార్చి 21న అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నాకు హాజరు అయ్యేందుకు హైదరాబాద్ బయలుదేరిన భవన ఇతర నిర్మాణ కార్మికులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు లను ఖండింస్తూ నిరసనగా తమ మండల కేంద్రములో రేపు ధర్నాలు నిరసనలలు తెలియజేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఉప్పలయ్య తెలిపారు.

**- కెవిపిఎస్ ఖండన**

**- జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**

కార్మిక హక్కులు సమస్యల కోసం చలో హైదరాబాద్ వెళుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖండించింది. శుక్రవారం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య నాయకులకు సంఘీభావం ప్రకటించారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు వారికి చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు.సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కార్మిక సంఘాలు పోరాడుతాయని లచ్చయ్య స్పష్టం చేశారు.కార్మిక సంఘాలకు మద్దతుగా సామాజిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు.

# క్రైస్తవ పుస్తకాలు తగలబెట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి




**- మత విద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్న అరాచక ముఠా**

**- దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు**

దంతాలపల్లి మార్చి 21(సూర్య న్యూస్)మండలం లోని బీరిశెట్టిగూడెం గ్రామం లో గురువారం,ఏసుక్రీస్తు కరపత్రాలను పుస్తకాలను గుంజుకొని పెట్రోల్ పోసి తగలబెట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని క్రైస్తవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటంగి డేవిడ్,నర్సింలపేట మండల అధ్యక్షులు వీరన్న,సూరబోయిన దావీదు మాట్లాడుతూ,దంతాలపల్లి మరిపెడ బంగ్లాకు చెందిన విశ్వాసులు,సేవకులు బీరిశెట్టిగూడెం గ్రామం లో ఏసుక్రీస్తు సువార్త ప్రకటిస్తుండగా వారిని అడ్డుకున్న కొంతమంది అరాచక శక్తులు యేసుక్రీస్తు కరపత్రాలను పుస్తకాలను గుంజుకొని అడ్డగించి వారితో గొడవకు దిగి వారి చేతిలో ఉన్న క్రీస్తు పుస్తకాలను వారి ముందే తగలబెట్టి, బలవంతంగా బొట్టును పెట్టివకించపరిచిన వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, లేని పక్షం లో అన్ని క్రైస్తవ సంఘాలు ఆ ద్వర్యం భారీ ఆందోళనలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ పాస్టర్లు భాస్కర్, దావీదు, మీకాఏ ల్, రాజేష్, సతీష్, జ్ఞానప్రకాష్, సమయల్, ఇస్సాకు, బ్రహ్మాము రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



భీమదేవరపల్లి, మార్చి 21(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను గురువారం సాయంత్రం ముల్కనూర్ పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. టి ఎస్ 26 టి 4234 నంబర్ గల ట్రాక్టర్ లో వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి భీమదేవరపల్లి మండలానికి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా కొత్తపల్లి బీసీ కాలనీలో ట్రాక్టర్ ను పట్టుకొని, ట్రాక్టర్ డ్రైవర్ బండారి రమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై ఎంపీ ఓ కు వినతి పత్రం..

### వెంటనే జీతభత్యాలు విడుదల చేయాలి..



నడికుడ మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాఈనెల 25వ తేదీన పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కానికై చలో హైదరాబాద్ కార్యక్రమానికి నడికూడ మండల పంచాయతీ అధికారి రవి కి వినతి పత్రం సీఐటీయూ జిల్లా అధ్యక్షులైన పల్లె రామన్న ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నుండి మూడు నెలల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మరియు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్ మరియు బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ సెక్రటరీలుగా గుర్తింపు ఇవ్వాలని కెటగిరి వైస్ గా జీతాలు చెల్లించాలని తదితర అంశాలపై ఈనెల 25 తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని తెలియచేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కారోబార్లు మామిండ్ల రమేష్ శ్రీరామోజు శంకర్ ఏ వినయ్ కుమార్ మోరి నాగరాజు వర్ష భాస్కర్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

### హసన్పర్తి పి హెచ్ సి ముందు ఆశా వర్కర్ల నిరసన



హసన్పర్తి, మార్చి21, మేజర్ న్యూస్ (సూర్య).కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు బడ్జెట్ ను పెంచాలని, ఆశా వర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. ఆశా యూనియన్, సిఐటియు ఆల్ ఇండియా కమిటీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హసన్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్న కార్యక్రమం చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కు కేంద్ర బడ్జెట్లో నిధులను తగ్గించారని దానిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు గ్రామీణ స్థాయిలో పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వారికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.వారికి ప్రభుత్వం ప్రయాణ ఖర్చులను అందించాలని అందుకోసం టూవీలర్, స్కూటర్లను అందించాలని, ప్రజలకు నాణ్యమైన మందులు ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు.ఆశాలకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం ఇచ్చి ఉద్యోగ భద్రతను కల్పించాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పుల్లా అశోక్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. రాజేశ్వరి,డి.నవమణి శోభ,వి.శైలజ,సరిత ఎన్.రజిత, విజయ కుమారి, బొక్క సునీత లతోపాటు ఆశాలు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ అటవీ దినోత్సవం..





### వృక్షో రక్షతి రక్షితః

నడి కూడ మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య:ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా నడి కూడ మండలం చర్లపల్లిప్రాథమిక పాఠశాల విద్యార్థులచేపాఠశాలప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థుల చేత నాటకీ కరణ చేయించడం అందరినీ ఆకట్టుకున్నది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మనం ఈనాడు ఎంతో అందమైన నగరాలలో నివసిస్తున్నప్పటికీ, మానవుని తొలి నివాసాలు మాత్రం అడవులే. అలాంటి అడవులపై ఈనాటికి కూడా మానవుడు ఎంతగానో ఆధారపడి జీవిస్తున్నాడు.అడవులు మనకు మేఘాలను చల్లబరచి వర్షాన్ని వర్షాన్ని ఇస్తున్నాయని,గృహోపకరణాలకు, వంటచెరకుకు అవసరమైన కలపను అందిస్తున్నాయని,అనేక రకాలైన జంతువులకు, పక్షులకు నివాసప్రాంతాలుగా ఉంటున్నాయని,అనేక రకాలైన మూలికలు, ఔషదాలు అడవులనుండి లభిస్తున్నాయని,కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతున్నాయని,వరదలు సంభవించినపుడు, నేలకోతకు గురికాకుండా అడ్డుకుంటున్నాయని

కాని, నేడు మానవుడు వివిధ అవసరాల కోసం అడవులను నరికివేయడం వలన వర్షపాతానికి, ఆహారానికి లోటు ఏర్పడడమే కాకుండా, వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని,కాబట్టి మనం మన ఇళ్ళలోను, పాఠశాలలోను, ఖాళీ ప్రదేశాలలోను చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం.అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా కుటుంబానికి ధీమా

### ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.20 లక్షల చెక్కు అందజేత

కమలాపూర్ మార్చ్ 21 మేజర్ న్యూస్ సూర్య :- ప్రమాద భీమా మృతుల కుటుంబాలకు ధీమాగా నిలుస్తుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామానికి చెందిన నాగపురి మధు కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో మధుకర్ ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కోసం వెయ్యి రూపాయలు ప్రీమియంగా చెల్లించాడు. దీంతో అతని మరణానంతరం, బ్యాంకు పాలసీ ప్రకారం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు మృతుడి భార్య కళ్యాణికి రూ. 20 లక్షల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బాలనాగు మాట్లాడుతూ, ఎస్బీ జనరల్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇది అనుకోని ప్రమాదాల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిస్తుందని ఆమె



సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ అధికారులు ఎస్బిఏం సాయి కృష్ణ, ఎస్ఎంఓ సుబ్బారావు, బిఎం డేవిడ్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ అధికారులు సమీర్, కుమార్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

### వసంత నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ



కాజీపేట మార్చి 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని జూబ్లీ మార్కెట్ లోగల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహించబడే వసంత నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జాగల్లపూడి శ్రీనివాసు శర్మ మాట్లాడుతూ మార్చ్ 30 తెలుగు నూతన సంవత్సరం (ఉగాది) నుండి ఏప్రిల్ 6 శ్రీరామనవమి వరకు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వసంత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాలు దేవాలయ పూజారి జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో అనగం యాదగిరి, మిట్టపల్లి రవీందర్, బెదిరికోట రంజిత్, రావుల వెంకట్, చిలువేరు మహేష్, దారం సత్యనారాయణ, సురేష్, కోదిరిపాక రఘు, గందె రాము, రవితేజ, భరత్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



భీమదేవరపల్లి, మార్చి 21(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన గబ్బెట లింగయ్య నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. అదే గ్రామానికి చెందిన బొల్లెపల్లి శ్రీనివాస్ రెడ్డి బైక్ పై వస్తుండగా అదుపు తప్పి లింగయ్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లింగయ్య తీవ్రంగా గాయపడగా, శ్రీనివాస్ రెడ్డి కి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

## హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్పర్తి, మార్చి21, మేజర్ న్యూస్, (సూర్య).హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన హన్మకొండలోని బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతు అసెంబ్లీలో తీర్మానం చేయడం హార్షనీయమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం ద్వారా ఆమోదించాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ లతో ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ విద్యార్థులు, బీసీ యువత, బిసి మహిళలు, బీసీ ఉద్యోగస్తులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ అరగంటి నాగరాజ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, సులోచన, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

## ఎర్త్ అవర్ పోస్టర్ ను విడుదల చేసిన తహసిల్దార్ సత్యనారాయణ



శాయంపేట, మార్చి 21, మేజర్ న్యూస్ సూర్య : ఎర్త్ అవర్ అనేది ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే వాతావరణ దినోత్సవం అని గ్లోబల్ వార్మింగ్ కారణంగా జీవరాశి దీనికి ప్రశ్నార్థకంగా మారిందని తాసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో పియుఎం మానస చౌదరి ఏర్పాటుచేసిన ఎర్త్ అవర్ పోస్టర్ ను తహసిల్దార్ సత్యనారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమిని కాపాడుకుందాం పర్యావరణాన్ని రక్షించుకుందాం అని పంచ పర్యావరణ వేత్తలు ఎర్త్ అవర్ ను ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వినియోగాన్ని ఒక గంట తగ్గించాలని శ్రీకారం చుట్టారని తెలిపారు. అనంతరం పి యు ఎం మానస చౌదరి మాట్లాడుతూ శనివారం సాయంత్రం 7:30 నిమిషాల నుండి రాత్రి 8:30 వరకు మండల వ్యాప్తంగా గంటసేపు విద్యుత్ వినియోగాన్ని మండల ప్రజలందరూ బాధ్యతగా భావించి ప్రతి ఇంటిలో విద్యుత్ స్విచ్ ఆఫ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు షేక్ గౌస్, భానుమతి, కల్పన, రవిచందర్, అమరేందర్, అనిఫా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం...







**మహిళా సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.**

**నాగారం గ్రామ మాజీ సర్పంచ్ స్రవంతి రెడ్డి..**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కట్కూరి దేవేందర్ రెడ్డి**

పరకాల రూరల్ మార్చి 21 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నదని పరకాల మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మండలం నాగారం గ్రామ రైతు వేదిక నందు మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు అకౌంట్లో గ్రామానికి చెందిన 81 మహిళా సంఘాలకు 22 లక్షల 82 వేల రూపాయలు జమ చేసినందుకు వర్షం వ్యక్తం చేస్తూ గ్రామ మాజీ సర్పంచ్ స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుండి 2025 ఫిబ్రవరి వరకు నాగారం గ్రామానికి పావుల వడ్డీ రుణం 22 లక్షల 82,000 81 మహిళా సంఘాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని తెలంగాణ రాష్ట్రంలో మహిళలని మహారాణులుగా తీర్చిదిద్దడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి.




**గుగ్గిళ్ళ వెంకన్న, ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు.**

కొత్తగూడ మార్చి 21 (మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల మరియు మున్సిపల్ కార్మికుల రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలనికోరుతూ ఈరోజు స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కొత్తగూడ గంగారం మండలాలకు సంబంధించిన తెలంగాణఆదర్శగ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వెంకన్న తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత నిర్లక్ష్యాన్ని వహిస్తూ వారికి రావలసిన బెనిఫిట్స్ను అందించడంలో జాప్యం చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రెండు కార్మిక సంఘాలు విలీనంకావడంజరుగుతుందని వారు అన్నారు. ఈ నెల 27రోజున నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం, మరియు ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘాల విలీన సభను గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఐ ఎఫ్ టి యు ఏరియా నాయకులు పసునూరి రాజమల్లు, ఐలబోయిన నరేష్, బానోత్ మోహన్, వెంకన్న, గట్టి సమ్మక్క,

# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్.



హసన్పర్తి, మార్చి 21,మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శుక్రవారం 10వ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా హసన్పర్తి మండలం భీమారంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను,పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.

## వివాదంగా ఫీల్డ్ అసిస్టెంట్ విచారణ

**- మరిపెడ మండలం ఎల్లంపేటలో**

**కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..**

**- గొడవ ముదరటంతో రంగంలోకి పోలీసులు**

**- వాయిదా వేసిన ఎంపీడీవో విజయ**



మరిపెడ,మార్చి 21,మేజర్ న్యూస్(సూర్య):ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని,సమగ్ర విచారణ జరపాలన్న దరఖాస్తుపై విచారణ నిర్వహించేందుకు వెళ్లిన అధికారులకు షాక్ తగిలింది.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామానికి వంగూరి మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని గ్రామానికి చెందిన ఓ వర్గం వారు జిల్లా డీఆర్డీవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీంతో సదరు అవకతవకలపై విచారణ చేయాలని సమస్యలను మరిపెడ ఎంపీడీవో విజయకు ఎండాస్ చేయటం జరిగింది.దీనిపై శుక్రవారం ఎంపీడీవో,ఎంపీవో,కార్యదర్శి గ్రామానికి వెళ్లి జీపీ కార్యాలయంలో విచారణ ప్రారంభించారు.అయితే అదే సమయానికి అక్కడికి కొంత మంది బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు చేరుకుని ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటు వాగ్వాదానికి దిగారు.వాగ్వాదం కాస్తా గొడవకు దారి తీయటం విచారణకు అడ్డుపడుతుంటంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు.ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో విచారణని వాయిదా వేసినట్లు ఎంపీడీవో విజయ తెలిపారు.

## ముల్కనూర్ ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశాల నిరసన



భీమదేవరపల్లి, మార్చి 21(మేజర్ న్యూస్ సూర్య):సిఐటియు ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల యూనియన్ దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట శుక్రవారం ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు ఫ్లా కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రూ.26 వేలు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం ఇంచార్జ్ వైద్యాధికారిణి డా. మౌనిక కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గొర్రె పుతిలి, స్వరూప, శోభ, వసంత, భాగ్యలక్ష్మి, సునీత, రమ, పారిజాత, అలేఖ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వెన్ను దన్ను యువతే, ప్రజాస్వామ్యంలో యువకులే కీలకం



**కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్,**

పెద్దవంగర, మార్చి 21, (సూర్య న్యూస్):కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచేది యువత మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మండల యూత్ అధ్యక్షుడు భీసు హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పార్టీలు సంస్థగతంగా పటిష్టంగా మారాలంటే యువతే కీలకమని, సమ సమాజ నిర్మాతలుగా యువకులే ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువత సోషల్ మీడియా ద్వారా ప్రతిపక్షాలను తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ చేరే విధంగా యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి, పాలకుర్తి నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ సాంబి, మండల యూత్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, సంతోష్, ప్రధాన కార్యదర్శి కొండ్రాతి శ్రీనాథ్, పట్టణ యూత్ అధ్యక్షుడు వినోద్, మండల యూత్ సోషల్ మీడియా రామ్ చరణ్, వివిధ గ్రామాల యువకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం









**కూలీలతో వెళుతున్నఆటోను ఢీ కొట్టిన లారీ ఒకరు మృతి పలువురికి గాయాలు.**

నర్సింహులపేట మార్చి 21 సూర్య మేజర్ న్యూస్. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం, కూలీలతో వెళుతున్న ఆటోను ఢీకొన్న లారీ, ఒకరు మృతి పలువురికి గాయాలు. శుక్రవారం ఉదయం మండలంలోని పెదనాగారం సమీపంలోని ఖమ్మం టు వరంగల్ జాతీయ అరహదారిపై వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ(38)మృతి చెందగా ఐదుగురికి స్వల్ప గాయాలు,మరో నలుగురికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మండలం చర్లపాలెం వైపు నుండి మరిపెడ వైపు మిర్చి ఏరడానికి కూలీలను తీసుకువెళ్తున్న ఆటోను నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు ఇటుక బట్టీల దగ్గర గుర్తుతెలియని లారీ స్వల్పంగా ఢీకొనడంతో అదుపుతప్పి పల్టీలు కొట్టింది.గాయాలైన వారిని స్థానిక పోలీసులు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు కారణమై ఆపకుండా వెళ్లిన లారీ ఆచూకీ కోసం పోలీసులు అన్వేషణలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు.

**ఉమ్మడి మండల వ్యాప్తంగా రెండు కేంద్రాలు ఏర్పాటు**

**తొలి రోజు నూరు శాతం మంది విద్యార్థుల హాజరు.**

**ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ.**

కొత్త గూడ,మార్చి 21, (మేజర్ న్యూస్(సూర్య) మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకుపరీక్షలుజరగు తున్నాయి.ఉమ్మడి కొత్తగూడమండలంలో రెండు పరీక్షాకేంద్రాలుఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్కు 301 మందికి 301 మంది విద్యార్థులు హాజరై నూరు శాతం నమోదు అయినట్లు మండల విద్యాధికారి,గుమ్మడిలక్ష్మీనారాయణ తెలిపారు. మండలం లోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 160 కు గాను160, బాలికల ఉన్నత పాఠశాలలో 141 కి గాను 141 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.



పరీక్ష కేంద్రాల వద్ద గూడూరు సిఐ కొత్తగూడ ఎస్ఐ పి కుశ కుమార్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.